# తపస్వి - క్రీడా

తెలుగు దినపత్రిక

( టీ మీడియా అనుబంధం )

సోమవారం
08
జూన్ 2026
సంపుటి: 01
సంచిక: 158
పేజీలు: 08
వెల: ₹ 6.00
www.tapassukreeda.com





## 200 మీటర్లలో గాబీ థామస్ సీజన్‌లో అత్యుత్తమ ప్రదర్శన

అమెరికా స్ప్రింటర్ Gabby Thomas లోన్ స్టార్ గ్రాంప్ ప్రిక్స్‌లో మహిళల 200 మీటర్ల పందెంలో అద్భుత ప్రదర్శన కనబరిచి విజేతగా నిలిచింది. ఈ రేసులో ఆమె నమోదు చేసిన సమయం 2026 సీజన్‌లో ఇప్పటివరకు ప్రపంచంలోనే అత్యుత్తమ టైమ్‌గా నిలిచింది.

ఈ విజయంతో గాబీ థామస్ తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తూ, రాబోయే అంతర్జాతీయ అథ్లెటిక్స్ పోటీలకు బలమైన సందేశం పంపింది. వేగం, స్థిరత్వం, పట్టుదలతో ఆమె మరోసారి ప్రపంచ అథ్లెటిక్స్ వేదికపై తన సత్తా చాటుకుంది.

## మహిళల ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ విజయం





ఏడు సంవత్సరాల నిరీక్షణకు తెరదించి భారత మహిళల ఫుట్‌బాల్ జట్టు SAFF మహిళల ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. అద్భుతమైన ఆటతీరుతో ప్రత్యర్థులను అధిగమించిన భారత జట్టు మరోసారి దక్షిణాసియా మహిళల ఫుట్‌బాల్‌లో తన ఆధిపత్యాన్ని చాటుకుంది.

ఈ విజయంపై భారత ప్రధాని Narendra Modi మహిళల జట్టును అభినందిస్తూ, దేశానికి గర్వకారణంగా నిలిచారని పేర్కొన్నారు, క్రీడాకారిణుల కృషి, పట్టుదల మరియు జట్టు సమన్వయం ఈ విజయానికి ప్రధాన కారణమని ప్రశంసించారు.

## ఈమేనా..!! ఎంత మారిపోయింది



- పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ కెరీర్‌లో వన్ ఆఫ్ ది హిట్ మూవీ పౌర్ణమి. ఈ మూవీలో ప్రభాస్ సరసన త్రిష, చార్మి హీరోయిన్లుగా నటించారు. సుమంత్ ఆర్ట్స్ బ్యానర్ పై ఎంఎస్ రాజ్ తెరకెక్కించిన ఈ సినిమాకు మంచి రెస్పాన్స్ వచ్చింది.
- ఇందులో మోహిని పాత్రలో నటించిన హీరోయిన్ మధు శర్మ. ముంబైకి చెందిన ఈ ముద్దుగుమ్మ తెలుగుతోపాటు హిందీ, మరాఠీ భాషల్లో పలు చిత్రాల్లో అలరించింది.
- తమిళంలో గురు పర్యాయ్ తో సినీరంగంలోకి అడుగుపెట్టిన ఈ బ్యూటీ.. పొందు, అదిరిందయ్యా చంద్రం, శోకం, గౌతమ్ ఎస్ఎస్‌సి, పార్టీ వంటి చిత్రాల్లో నటించింది.
- పౌర్ణమి తర్వాత హనుమంత, బ్రహ్మా చిత్రాల్లో నటించి ఆ తర్వాత తెలుగు సినిమాలకు దూరమంది.
- ప్రస్తుతం బుల్లితెరపై సీరియల్స్, సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటుంది. లేటెస్ట్ లుక్‌లో యంగ్ హీరోయిన్స్‌కు దీటుగా ఉంది ఈ బ్యూటీ.



## బుచ్చిబాబు నెక్స్ట్ సినిమా ఆయనతోనేనా..



ఉప్పెనతో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టి, రామ్ చరణ్‌తో పెద్ది సినిమాతో మరోసారి సక్సెస్ అందుకున్న దర్శకుడు బుచ్చిబాబు సన. నెక్స్ట్ మహేష్ బాబుతో సినిమా చేసే అవకాశం ఉందని ఆయన స్వయంగా సంకేతాలు ఇచ్చారు.

“అదేనండీ చర్చలు జరుగుతున్నాయి. జరుగుతుంటుంది.. చెప్తాను” స్పష్టం చేశారు.



మహేష్ ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో 'వారణాసి' సినిమా చేస్తున్నారు. ఆ తర్వాత బుచ్చిబాబు సినిమాపై క్లారిటీ!

## అరంగేట్రం చేసిన టాప్ 5 ప్లేయర్స్ వీళ్లే!




**భారత క్రికెట్‌లో అత్యంత చిన్న వయసులో డెబ్యూ చేసిన టాప్ 5**

| | | |
|---|---|---|
| 1 | సచిన్ టెండూల్కర్ | 16 ఏళ్ల 205 రోజులు |
| 2 | పార్థివ్ పటేల్ | 17 ఏళ్ల 152 రోజులు |
| 3 | లక్ష్మణ్ శివరామకృష్ణన్ | 17 ఏళ్ల 118 రోజులు |
| 4 | పీయూష్ చావ్లా | 17 ఏళ్ల 75 రోజులు |
| 5 | మణీందర్ సింగ్ | 17 ఏళ్ల 193 రోజులు |

ఐపీఎల్ 2026లో అద్భుతంగా రాణించిన 15 ఏళ్ల 65 రోజుల వైభవ్ సూర్యవంశీ.. త్వరలో ఇండియా 'ఎ' జట్టులోకి ఎంపిక అయ్యాడు. సీనియర్ టీమ్‌లోకి వస్తే.. సచిన్ పేరిట ఉన్న ఈ 37 ఏళ్ల రికార్డును బద్దలు కొట్టే అవకాశం!